# మానవాళి యొక్క లైంగిక భావోద్రేకం

## (Sexual Passion of Humanity)

**లేఖన భాగం:** 1 కొరింథీ. 7:1-40.

## ఉపోద్ఘాతం

చారిత్రాత్మక మరియు సాహిత్యపరమైన విశ్లేషణకు అదనంగా ఒక పత్రికను చదవటానికిగల మరొక రెండు ప్రాథమిక సూత్రాలు ఏమిటంటే ఒకటి, గ్రంథకర్త శైలిని అనుసరించటం; రెండు, "గ్రహీతలకు ఏం తెలుసో, దానిని తెలుసుకోవటం." పౌలు యొక్క శైలి లేక "ఆలోచనా సరళి" ఈ పాఠ్య భాగంలో గమనించదగ్గ మార్పును కలిగియుంది. గత అధ్యాయాలలో మనుష్య జ్ఞానాన్ని గూర్చిన వారి "అతిశయము"ను సరిచేసుకొనునట్లు సంఘానికి సహాయపడటానికి అతడు పనిచేస్తుండెను, ఇప్పుడతడు సూచనలు చేస్తున్నాడు. గడచిన అధ్యాయాలలో అతడు ఆత్మీయ ఆలోచనలను ప్రోత్సాహపరచటానికి అలంకారిక ప్రశ్నలను కొన్నిటిని సాహిత్య సాధనముగా ఎలా ఉపయోగించాడో గమనించండి. సంఘసభ్యులు వారి విభజన సమస్య "గుండా ఆలోచించుటకు" సహాయం చేయటమే అతని గురి. పత్రికలలో సాహిత్యకదలిక ఆలోచన నుండి ఆలోచనకు ఉంటుంది. ఈ ఉపోద్ఘాత నిర్మాణము యొక్క ఉద్దేశము గ్రంథం ద్వారా మన ఆలోచనను "ఒక ఆలోచన నుండి మరొక ఆలోచనకు" కదపటం. అధ్యాయాలు, వచనాలు తప్పని సరిగా ఆలోచనను అనుసరించవు; కాబట్టి ఆలోచన ఎక్కడ ప్రారంభమయి, ఎక్కడ ముగుస్తుందో తెలిసికొన వలసిన బాధ్యత పాఠకునిది. పౌలు తరచుగా మిశ్రమ ఆలోచనలను కలిపాడు -అంటే, ఒక ఆలోచనలో మరొక ఆలోచన.

"లైంగిక భావోద్వేగము" అను అంశమునకు అతడు తిరిగినప్పుడు, కొన్ని అలంకారిక ప్రశ్నలను ఉపయోగించాడు. అతడు జొప్పించిన ప్రశ్న ఒక అంశం యొక్క ఉపోద్ఘాతమునకు ఉపయోగపడినది. ఈ పాఠ్యభాగములో క్రింది అంశములను గూర్చి క్రీస్తు శరీర అవయవాలకు ఆజ్ఞాపించటమే అతని శైలి.

**7:1-5.** "స్త్రీని ముట్టకుండుట పురుషునికి మేలు" (ఇంగ్లీషు బైబిలు KJV & ASV లోను ఇలాగే ఉంది). కాని NIV లో ఇలా అర్థం వస్తుంది -"వివాహము చేసుకొనక పోవుట పురుషునికి మేలు" ఇది ప్రశ్న రూపములో పెట్టలేదని గమనించండి. మొదటి తర్జుమా మరింత అక్షరార్థమైన తర్జుమా. దీని అర్థమేమిటంటే NIV లో కంటే ఎక్కువగా ఆ అనువాదకుడు పౌలు తన పత్రికలో వాడిన గ్రీకు పదాలను అతి దగ్గరగా వెంబడించాడు. గ్రంథకర్త స్పందించిన అనేక అంశాలలో ఈ చెప్పబడిన వాక్యము ముందు ఈ వాక్యభాగములో తరువాత మిగిలిన పత్రికలలో, మొదటి అంశాన్ని పరిచయం చేసింది.

"ముట్టుట" అనేది "హాప్టో" (hapto) అనే గ్రీకు పదం నుండి తర్జుమా చేయ బడింది, దీని అర్థమేమిటంటే, "బిగించుట లేదా పట్టుకొనియుండుట." Vine's Greek Dictionary ప్రకారం, దీని అర్థమేమిటంటే "శరీర సంబంధాన్ని కలిగి యుండుట." ఒకటవ వచనం నుండి ఐదవ వచనం వరకు ఉన్న పౌలు ఆలోచన సందర్భంలో -ఇంగ్లీషులో "man" (మానవుడు, నరుడు) అనే మాట వాడబడింది. ఈ "మానవుడు లేదా నరుడు" అనేది స్త్రీ పురుషులిరువురికీ వర్తిస్తుంది (ఆది. 1:27). పౌలు ఎంత త్వరగా ఈ ప్రకటనను వివాహ అంశంలోనిక త్రిప్పాడో గమనించండి. ఐదు మరియు ఆరు అధ్యాయాల వెలుగులో, వివాహ బంధములో కాకుండ "ముట్టుట" అనే అంశం ఎలా చర్చించబడగలదు? బహుశా ఇది "అవకాశాన్ని బట్టి కాక," లైంగిక జారత్వము పై తాను చేసిన సంభాషణ తర్వాత వ్రాసిన దానికి, తన జవాబును నిర్మించటానికి అతడు ఎన్నుకున్నాడు.

**7:6-9.** పౌలు తన సొంత మనస్సును గూర్చి మాట్లాడుచున్నాడే కాని ప్రభువు మనస్సును గూర్చి కాదు. "ఇప్పటి ఇబ్బందిని బట్టి" అనే ప్రకటనతో అతడు ఏకీభవిస్తున్నాడు (వేదన, KJV & ASV); (కష్టం, NIV). 1 కొరింథీ. 7:26. ప్రతి ఆరోగ్యకరమైన వ్యక్తిలో దేవుడు సృజించిన లైంగిక సంబంధాల కొరకైన స్వాభావిక అక్కరను అతడు ఈ ఆలోచనలో పరిచయం చేసాడు.

**7:10,11.** ప్రభువు ఆజ్ఞ ఇస్తున్నాడు; "భార్య భర్తను ఎడబాయకూడదు (గ్రీకు. కొరిజో - chorizo). ఆమె ఎడబాసిన యెడల పెండ్లి చేసికొనకుండవలెను; లేదా, తన భర్తను పరిత్యజింపకూడదు (గ్రీకు. అపో. (apo) -నుండి, హియెమి (hiemi) - పంపించు, ఒంటరిగా విడిచిపెట్టు, అశ్రద్ధచేయు). ఇంగ్లీషు KJV లో కూడా ఇలాగే ఉంది. కాని NIV లో మాత్రం భర్త తన భార్యను దూరంగా ఒంటరిగా విడిచిపెట్ట కూడదు అని ఉంది. మనకు తెలుగులో పరిత్యజింపకూడదు అని వ్రాయబడింది. "భార్యా భర్తను ఎడబాయకూడదు. ఎడబాసినయెడల పెండ్లిచేసుకొనకుండవలెను; లేదా, తన భర్తతో సమాధానపడవలెను. మరియు భర్త తన భార్యను పరిత్యజింప కూడదు." పరిత్యజింపటం అంటే పూర్తిగా విడిచిపెట్టటం. అపాహియెమి (apohiemi) అనే గ్రీకు పదం **పరిత్యాగం** (divorce)గా చెప్పబడిన తర్జుమా తప్పు త్రోవ నడిపించ వచ్చు, ఎందుకంటే మత్తయి సువార్తలో యేసు మాట్లాడిన పరిత్యాగం (divorce) అనే మాట "అపొలుఓ" (apoluo) అనే అరామిక్ పదం నుండి తర్జుమా చేయబడింది. దీని అర్థమేమిటంటే విడిచిపెట్టనివ్వటం, స్వేచ్ఛగా వెళ్లిపోనివ్వటం; కాబట్టి, వివాహ నిబంధన ఇక ఏ మాత్రము కట్టుబడియుండదు. "ఎడబాయుట" మరియు "దూరంగా ఉంచుట" అనే ఈ పదాలకు గ్రీకు నుండి తర్జుమా చేయబడిన అర్థం ఏమిటంటే వివాహం చేసుకున్న స్త్రీ పురుషుల మధ్యలో కొంచెం దూరాన్ని ఉంచటం. సువార్తలలో "అపొలుఓ" (apoluo) అనే గ్రీకు పద వాడుక ప్రకారం పరిత్యాగం అనే మాట ఒకసారి వివాహమైన జంట కొరకు ఒక విభిన్న భావంలో ఉన్న

పరిస్థితిని సూచిస్తుంది. అప్పుడు వివాహ నిబంధన చెల్లనిదిగాను మరియు నిరర్థకమైనదిగాను అవుతుంది. ఒక్కసారి పరిత్యజించిన (divorce) తర్వాత సమాధానపడటం అనేది ఇక ఏ మాత్రం ఉండదు. కొరింథీ పత్రికలో ఉన్న గ్రీకు పదాల ప్రకారం వివాహమైన జంట సమాధాన పడవచ్చు కాని వారు మరలా వివాహం చేసుకోకూడదు ఎందుకంటే నిబంధన ఇంకా పని చేస్తూనే ఉంది.

"ఏ హేతువు చేతనైనను పురుషుడు తన భార్యను విడనాడుట న్యాయమా?" (గ్రీకు. అపొలుఓ); అని పరిసయ్యులు యేసును అడిగిన ప్రశ్నకు మత్తయి 19:1-9లో ఉన్న అంశము స్పష్టమైనదిగా ఉంది; అయితే ఇంగ్లీషు NIV లో "పురుషుడు తన భార్యను పరిత్యజించుట న్యాయమా?" అనే అర్థమిచ్చే తర్జుమా వాడబడింది. పరిత్యాగం అనేది "అపొస్టసియాన్" (apostasion) అనే గ్రీకు పదం చేత 7వ వచనంలో అర్థం చేసుకొనబడుతుంది, అంటే మోషే సెలవిచ్చినట్లుగా "పరిత్యాగ పత్రిక." (అపొ -**నుండి**, లుఓ అంటే -**వదులుకోవడం**) పరిత్యాగం అనేది దేవుని వివాహ నిబంధన నుండి వివాహమైన పురుషుడ్ని మరియు స్త్రీని వదులుకుంది, ఎందుకంటే వారిలో ఒకరు జారత్వాన్ని (గ్రీకు. పొర్నెయా -porneia) జరిగించారు. ఒక వ్యక్తి వేరొక వ్యక్తితో తాము ప్రవేశించిన నిబంధన నుండి వదులుకున్నారు లేదా విడుదల పొందారు. "ఒక శరీరము"గా నుండటానికి ఒక స్త్రీ పురుషుల నిర్ణయాన్ని కలుపుకునేదే నిబంధన. వారి నిర్ణయం దేవుని చేత ఆమోదింపబడియుండగా, దేవుడు పరిత్యాగం అనే దానిని బట్టి కేవలం "తప్పు చేసిన వ్యక్తిని" మాత్రమే నిబంధన నుండి వదులుకోగలడు.

వివాహ నిబంధన యొక్క బలము అనేది "డెడెయాహై" (dedeahai) అనే గ్రీకు పదం చేత అర్థం చేసుకోబడుతుంది. ఈ పదం 1 కొరింథీ. 7:39లో "బద్ధులై" యుండుట అనే మాటగా తర్జుమా చేయబడింది. దీని అర్థం బంధంలో (బద్ధతలో) ఖచ్చితత్వం లేక కదల్చబడని స్థితి. దీనిని దేవుడే చెప్పాడు మరియు ఆయన మరొకలా చెప్పే వరకు ఇదే మార్గమైయున్నది. ఒక భాగస్వామి మరణం అనేది జీవించుచున్న వ్యక్తిని విడిపిస్తుంది (గ్రీకు. ఎలెవుతెరోస్, eleutheros - ఇరువురూ జీవిస్తున్న సమయంలో వారిరువురూ బద్ధులైయున్న వివాహ నిబంధనకు దాసులు కాదు) "జీవించుచున్నా వారు వారికిష్టమైన వారిని పెండ్లి చేసికొనుటకు స్వతంత్రులై యున్నారు. గాని ప్రభువునందు మాత్రమే పెండ్లి చేసికొనవలెను" (రోమా 7:2, 3) చూడండి. వారు చేసుకొనవచ్చును అని దేవుడు చెప్పాడు గనుక "పోగొట్టుకున్న" వర్గపు వారు మరొక వివాహ నిబంధనలోకి ప్రవేశించవచ్చు. దేవుని వాక్యాన్ని ఏలటానికి సంఘానికి గాని ప్రభుత్వ కోర్టుకు గాని హక్కు ఇవ్వబడియుండలేదు (అపొ. కార్య. 4:19).

**7:12-16.** ఒకరు క్రైస్తవులుగా మారియుండి ఇంకొకరు ఇంకా లోకరాజ్యంలో "వెలుపటి" వారుగా ఉన్న సందర్భంలోని వివాహ దంపతులను గూర్చి పౌలు మరలా, తన స్వంత జ్ఞానాన్ని బయలుపరుస్తున్నాడు.

**7:17-24.** "సంఘాలన్నిటిలో" అపొస్తలునిగా పౌలు తన అధికారాన్ని బట్టి ఇలా అన్నాడు; "సహోదరులారా, ప్రతి మనుష్యుడును ఏ స్థితిలో పిలువబడునో ఆ స్థితిలోనే దేవునితో సహవాసము కలిగి ఉండవలెను" (24వ.) ఈ ఆజ్ఞ ఒక సాధారణముగా అన్నింటి అన్వయింపు కోసమైనప్పటికినీ, సున్నతి మరియు దాసులు అనే విషయానికి సంబంధించి, యూదులు మరియు యూదా మతప్రవిష్టుల వివాహానికి ప్రత్యేకించాడు. రోమా సామ్రాజ్యంలో నివసించే వారిలో మూడోవంతులు బానిసలుగా పరిగణింపబడ్డారని అంచనా వేయబడింది.

**7:25-28.** "కన్యకల విషయమై, ప్రభువు యొక్క ఆజ్ఞ నేను పొందలేదు గాని నమ్మకమైన వాడనై యుండుటకు ప్రభువు వలన కనికరము పొందినవాడనై నా తాత్పర్యము చెప్పుచున్నాను."

**7:29-38.** పౌలు చెప్పే కారణాలు మరియు అతడు వ్యక్తిగతంగా గమనించిన విషయాలు తన అనుభవాల మీద ఆధారపడినవైయున్నవి. 6-9, 12-16 మరియు 25-28 వచనాలలో "ప్రభువు కాదు" అని అతడు చెప్పిన విషయాలకు క్రైస్తవులు ఎంత ప్రాధాన్యత ఇవ్వాలి? ఒక జవాబు: బహుశా, హెబ్రీ 13:7, 17 లాంటి లేఖనాలపై మరియు ఇతర హెచ్చరికలైన సంఘములోని నాయకుల మాటలపై మనకెంత విలువ ఉండాలి? "కాబట్టి మీరు వారి ఫలముల వలన వారిని తెలిసికొందురు" (మత్తయి 7:20) అని యేసు చెప్పినట్లుగా, పౌలు అన్యుల నిమిత్తమై అపొస్తలునిగా ఉండుటకు యేసు చేత వ్యక్తిగతంగా ఎంచుకోబడ్డాడు (రోమా 11:13, 14; 15:17-19). ఇది తప్పకుండా ప్రాధాన్యతగా లెక్కించబడాలి, అయినను, పైన చెప్పినవన్నియు, యేసుక్రీస్తు తన ప్రత్యక్షతను గూర్చి చేసిన బోధల ఆధారంగా పౌలు చెప్పే కారణాలైయున్నవి (మత్తయి 24:30-36). పౌలు మరియు మొదటి శతాబ్దపు క్రైస్తవులు, ఇప్పటి విశ్వాసులతో కలిపి తిరుగుబాటు తరువాత ఏ నిమిషములోనైనా యేసు కనిపిస్తాడని ఎదురుచూస్తున్నారు (2 థెస్స. 1:5-2:17). మరొక ప్రక్క, యేసు ఇంకా కనబడలేదు గనుక, వివాహంలో పిల్లలను కలిగియుండటానికైన దేవుని ప్రణాళికను పౌలు జ్ఞానం మూసివేయవచ్చు.

**7:39,40.** "ఈ లేఖనంలో పౌలు యేసు ఆజ్ఞలకు తన సొంత జ్ఞానాన్ని కొద్దిగా కలిపాడు. 2 కొరింథీ. 6:14; మత్తయి 5:31, 32 చూడండి.

ఈ పాఠంలో గల మన ఉద్దేశం ఏమిటంటే భర్త మరియు భార్య మధ్యలో ఉన్న లైంగిక సంబంధాన్ని గూర్చి మరియు వివాహంలో ఉన్న ఇతర ఆశీర్వాదాలను గూర్చి దేవుని దైవిక జ్ఞానాన్ని అర్థం చేసుకోవడమైయున్నది. అలాగే "ప్రభువు ప్రతివానికి ఏ స్థితి నియమించెనో" ఆ స్థితిని మనం స్వీకరించటానికి ప్రోత్సహించబడాలని కోరుతున్నాం (1 కొరింథీ. 7:17). నేను వ్రాసిన "కొండ మీద ప్రసంగము" అను పుస్తకములో దయచేసి 3వ భాగంలో "వ్యభిచారము మరియు విడనాడుట" అనే మూడవ పాఠాన్ని చూడండి. అలాగే 5వ భాగంలో "యుక్త వయస్సులో ఉన్న

పెద్దలు" అనే పాఠాన్ని చూడండి. వెబ్సైట్: www.kingdomofchrist.info చూడండి. ఈ పాఠాలు, లైంగిక సంబంధాల కొరకైన మానవ అక్కరలను గూర్చి -మంచి మరియు చెడు అనే వాటిని గూర్చి మరిన్ని వివరాలను మరియు లేఖనాలను తెలియజేస్తాయి.

## పాఠం

లైంగిక దుర్నీతికి సంబంధించి మన గత పాఠాలలో మనం ఏం నేర్చుకున్నా మంటే ప్రజలందరి లోను దేవుడు సృజించిన లైంగిక సంబంధాల కొరకైన అక్కరను గూర్చి సాతానుకు తెలుసు (1 కొరింథీ.5:5). యూదులు, అన్యులు, స్త్రీ పురుషులు, ధనికులు మరియు పేదవారు, విద్యావంతు లైన ప్రజలు మరియు నిరక్షరాస్యులైన ప్రజలు అందరి మధ్య జారత్వము మరియు వ్యభిచారము అనేది సాధారణ పాపములై యున్నవి. అలాగే మనం లైంగిక పాపం అనేది ఇతర పాపాలకు భిన్నమైనదని కూడా తెలుసుకున్నాం (1 కొరింథీ. 6:18). లైంగిక పాపాల శక్తిని కొందరు బాగా అర్థం చేసుకున్నారు; వారిలా వ్రాశారు -"స్త్రీతో లైంగిక సంబంధాలు కలిగి యుండకుండుట పురుషునికి మేలు" (1 కొరింథీ. 7:1).

ఉపోద్ఘాతంలో చెప్పబడినట్లుగా పౌలు ఈ ప్రకటనతో ఏకీభవిస్తున్నాడు, బహుశా ప్రకటనను చేసిన వ్యక్తిని బట్టి కాదు కాని ఒక విభిన్న కారణం నిమిత్తమై అతడు ఏకీభవిస్తున్నాడు. ఈ ప్రకటనను ఆమోదించడం అనేది ఆజ్ఞాపించటం కంటే ఎక్కువ ప్రశ్న కోసం ఉద్దేశించబడి యుండవచ్చు. కన్యగా గాని బ్రహ్మచారిగా గాని ఉన్నప్పుడు ఆమె లేదా అతడు "కామతప్తులగుట" జరుగవచ్చును (1 కొరింథీ. 7:9).

లైంగిక వాంఛలతో ఏమి చేసినా అది చెడ్డదే అని కొంత మంది ఒక రకమైన ఆలోచనను కలిగియున్నారు. పిల్లల్ని లైంగికంగా పవిత్రులుగా ఉంచు నిమిత్తం తమ పిల్లలు ఎదుగుచున్నప్పుడు వారి మనస్సు/మనస్సాక్షిలో తల్లిదండ్రులు అను కోకుండా ఈ ఆలోచనను ఉంచవచ్చు. క్రమశిక్షణ కొరకు దోషాన్ని ఉపయోగించాలని పౌలు తలంచుట లేదు. ఇది ఒక మానసిక నిపుణుడు పిలిచే "అణచుట" అనే దానికి నడిపించవచ్చు. ఇది అనేక ఇతర మానసిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. నేను వ్రాసిన "కొండ మీద ప్రసంగము" అనే పుస్తకంలో 3 భాగం, మూడవ పాఠం నుండి తీసుకున్న సంగ్రహణ క్రింద ఉంది.

సంగ్రహణ:

*దేవుడు నియమించిన వివాహ వ్యవస్థను గూర్చి అంత గట్టిగా చెప్పడం ఎందుకు? ఎందుకంటే క్రైస్తవులు లైంగిక సంతృప్తిని పొందుట కోసం యేసు జీవ నియమము యొక్క మూలములు వివాహమునందు ఉన్నాయి. కొన్ని సార్లు క్రొత్తగా తిరిగి జన్మించిన క్రైస్తవులు వారి లైంగిక కోరికను తీర్చుకొనుటకు అంగీకార యోగ్యమైన మార్గమేదియు లేనిచోట తమ్మును తాము కనుగొంటారు. ఒక విడిపోయిన సందర్భములో అపరాధముతో నుండుట వలన ఇది జరుగ వచ్చును లేక వ్యభిచారము కాకుండా మరొక కారణము చేత విడనాడబడిన సందర్భములో ఇది జరుగవచ్చును. లైంగికమైన కోరిక అనేది బాగా గట్టిగా ఆశించే కోరిక. కనుక ఏమి చేయాలి? క్రింద కొన్ని అవకాశములున్నవి:*

| | |
|---|---|
| *1. వ్యక్తపరచుట : (Expression)* | *జీవ నియమములను తెలియదన్నట్లు వాటిని విడిచిపెట్టి వాంఛను వ్యక్తపరచుట.* |
| *2. అణచుకొనుట : (Suppression)* | *నిగ్రహమును ఖండితముగా పాటించుము. వ్యక్తపరచుటకు అవకాశమివ్వవద్దు. యేసు తన మనస్సులో ఇట్టి ఆలోచన విధానమును కలిగియుండవచ్చు, అందుకే ఆయన ఇలా అన్నాడు, "నీ కుడి కన్ను నిన్ను అభ్యంతర పరచినయెడల దాని పెరికి నీ యొద్ద నుండి పార వేయుము; నీ దేహ మంతయు నరకములో పడవేయబడకుండ నీ అవయవ ములలో నొకటి నశించుట నీకు ప్రయోజనకరము గదా." మత్తయి 5:29. కొన్ని విషయాలలో చలనం లేని స్థితిని పాటించుటకు మనమింకా ఆత్మీయంగా సరిపడినంత ఎదగలేదు. అలాంటివిషయాలలో మనము దురాశకు లోనగునట్లు అవకాశమున్నదని కొంత మంది క్రైస్తవులు గుర్తించవలసిన అవసరత ఉన్నది. మన దురాశ కొరకు మనము ఏర్పాట్లు చేసికొనకూడదని మనము నిశ్చయించు కోవాలి (యాకోబు 1:13-15). ప్రతిఫలముగా, మన బలహీనతను చేర్చుకొని మరియు మన దురాశకు ఏర్పాట్లు చేసి వ్యక్తపరచునట్లు చేయు పరిస్థితుల నుండి మనము దూరంగా ఉండాలి. తిరిగి జన్మింపక మునుపు లేదా మారుమనస్సునకు ముందు స్వలింగ సంపర్క దోషులుగా ఉండిన క్రైస్తవులు వారి లైంగిక అక్కరలతో వ్యవహరించు కొనుటకై ఈ అవకాశమును పరిగణించాల్సిన అవసరమున్నది (1 కొరింథీ. 6:9). దురాశ సంబంధమైన అవకాశములకు పరిష్కారము ఆత్మీయ ఎదుగుదలలో కనబడును (రోమా 13:14).* |
| *3. నిరోధించుట :* | *ఒక వ్యక్తి వ్యక్తపరచుటకు ఆలోచన కలిగియుండలేదనే* |

| | |
|---|---|
| *(Repression)* | *వాంఛతో వ్యవహరించుటకు ఇది చాలా భయంకరమైన విధానము. నిరోధించుట అంటే వాంఛను వ్యక్తపరచడం జరగదు మరియు వాంఛ యొక్క ఉనికిని ప్రవేశింప చెయ్యదు. ఈ ఉపాయమును ఉపయోగించు ప్రజలు తమ్మును తాము మోసగించుకుంటున్నారు; అయిననూ, ఈ విధానములో ఒకని మనస్సులో నుండి వాంఛను మూసివేయలేరు. దానికదే వ్యక్తమగుటకు మరొక మార్గమును అది కనుగొంటుంది. చాలా మంది ప్రజలు భయముల వలన అపరాధము వలన మరియు అంగీకార యోగ్యము కాని ప్రవర్తన వలన బాధపడుచున్నారు. ఎందుకంటే వారు కొన్ని వాంఛలను నిరోధించారు. వారు వారి మనస్సులలో ఒక భాగములో వాటిని పెట్టి తలుపు మూయడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే ఆ వ్యక్తి గుర్తించ లేని అసామాన్యమైన పద్ధతులలో అవి వ్యక్తపర్చ బడతాయి.* |
| *4. మళ్లించుట :* | *అపొస్తలుడైన పౌలు జరిగించినది మళ్లించుకొను పద్ధతియై* |
| *(Sublimation)* | *యున్నది. అలాగే క్రైస్తవులు 1 కొరింథీ. 7:8, 29-38లో ఉన్నవాటిని ఎంచుకొనవచ్చని అతడు సూచించాడు. ఈ పరిస్థితిలో, ఒక వ్యక్తి కోరిక యొక్క శక్తిని తీసుకొని మరొక గురి వైపు మళ్లిస్తాడు. పౌలు తన సమయాన్ని శక్తిని అపొస్తలత్వము కోసం ఉపయోగించాలని కోరాడు. లైంగిక చర్య కోసం అతడు అక్కర కలిగియున్నాడనే విషయం చెప్పడానికి అతడు తృణీకరించలేదు. అయితే పేతురు తన భార్యను వెంటబెట్టుకొని వెళ్ళినట్టుగా, పౌలు అలాంటి సమయమును శక్తిని ఇతర యోగ్యకరమైన లక్ష్యాల కోసం వాడెను (1 కొరింథీ. 9:5, 24-27).* **సంగ్రహణ ముగింపు.** |

"మళ్లించుట"లో ఉన్న మానసిక దృక్పథాన్ని పౌలు వెల్లడి చేసాడు. అతడు రెండు ముగింపులతో ప్రభావితం చెందాడు: ఒకటి, యేసు ఏ క్షణంలోనైనా ప్రత్యక్షమ వ్వవచ్చు, గనుక లోకము దాని ప్రస్తుత స్థితిలో గతించిపోవుచుండెను, కాబట్టి నీ సమయాన్ని శక్తిని అశాశ్వతమైన మరియు క్షయమైన వాటి కోసం ఎందుకు ఉపయోగిస్తావు (1 కొరింథీ. 1:7; 7:31; 15:24)? రెండు, "ప్రభువును సేవించుట"తగ్గి, భాగస్వామి విషయంలో ఆసక్తిని, శ్రద్ధను వివాహమైన జీవితం గట్టిగా కోరుతుందని అతడు భావించాడు. అతని ఉద్దేశం తన లైంగిక అక్కరలను మరియు ఆ కోరికల వలన ఉత్పన్నమయ్యే శక్తిని యేసుక్రీస్తుకు అపొస్తలునిగా నుండుటకు అతడు పొందిన తన పిలుపు కొరకు వాడటమైయున్నది (2 కొరింథీ. 1:5-7; 4:7-15).

పౌలుకు గాని ఇంకెవరికైనా గాని బ్రహ్మచర్యాన్ని అంగీకరించేవారికి, లైంగిక కార్యములో మరొక వ్యక్తితో ఒకటిగా మారే ఈ అత్యంత శక్తివంతమైన స్వాభావిక అవసరతను **అణచుకోవడానికున్న తమ చిత్తా**న్ని నియంత్రించుకోవడమే సవాలైయున్నది (1 కొరింథీ. 6:16; 7:37) (2వ విషయాన్ని చూడండి). వారు **చేయగల చిత్తం** అనేది దేవుని నుండి మానవుడు పొందిన ఒక వరం. వారు అక్కడికి వెళ్లాలని నిర్ణయించుకొంటే, వెళతారు. చేయడానికి గాని చేయకపోవడానికి గాని వారు నిర్ణయించుకోగలరు. సంతృప్తిని వెదకటానికైన **అక్కర** అనేది కూడా లోపలనే ఉన్నది. బయటి నుండి బలవంతపెట్టే దుష్ట శక్తులు అనేకమైనవి ఉన్నాయి. నేటి సార్వత్రిక సమాచార పద్ధతిలో వ్యాపార ప్రపంచం ప్రజల సహజ అవసరతలకు ప్రతి గంట గంటకు గురిపెడుతుంది. ఖరీదైన వస్తువును అమ్మడానికి తరచూ ఉపయోగించే ఒక గురి ఏమిటంటే స్వాభావిక లైంగిక అవసరత. చాలా దేశాలలో, ప్రభుత్వాలు తమ పౌరుల్ని సాతాను అశ్లీల చిత్రాల నుండి కాపాడలేక పోతున్నారు. ప్రభుత్వాలు ప్రయత్నించే చోట కూడా, కంప్యూటర్ యుగపు రాక, (అశ్లీల చిత్రాలు) చూడలనుకొన్న ప్రతివారికి చాలా చిన్న వయస్సు వారికి కూడ లభ్యమగునట్లు చేస్తుంది. పాపం అనేది శక్తివంతంగా అలవాటుపడేలా చేస్తుంది. అశ్లీల చిత్రాలు మగవారికి అలవాటుగా మారతాయి ఎందుకంటే మగవారు సాధారణంగా చూడటాన్ని బట్టి ప్రేరేపితమగుతారు (మత్తయి 5:28-30).

వారి లైంగిక అక్కరలను **అణచుట మరియు మళ్లించుకొనుట** అనేవి అపొస్తలుడైన పౌలుకు, అలాగే యేసుక్రీస్తుకు సాధ్యమయ్యాయి. ఎందుకంటే వారు చేయగల తమ వ్యక్తిగత చిత్తాన్ని నియంత్రించుకోగలిగారు (మత్తయి 26:39; 2 కొరింథీ. 4:7-12). వారి లైంగిక సంబంధ పరిస్థితుల కొరకైన వారి "కామతప్తత"ను దారి మళ్లించి దాని శక్తిని నిర్వీర్యం చేయడానికి పరిచర్య కొరకైన వారి తపన సహాయం చేసింది.

జారత్వాన్ని మూర్ఖంగా జరిగించే ప్రజలు నివసిస్తున్న లోకంలో బ్రహ్మచర్యానికి సంబంధించి పైన చెప్పబడిన సవాలు నిమిత్తమై పరిశుద్ధాత్మ వలన పౌలు క్రైస్తవులకు ఇలా చెప్పాడు; "ప్రతివానికి సొంత భార్య యుండవలెను, ప్రతి స్త్రీకి సొంత భర్త యుండవలెను" (1 కొరింథీ. 7:2). దేవుడు ఎల్లప్పుడూ ఎన్నికను అనుమతిస్తాడు. పరిపక్వత గల పెద్దలైన వారు భావోద్రేకంతో రగిలిపోవడానికైనా కోరుకోవచ్చు లేదా వివాహం చేసుకొని తమ శరీరాలను తమ భాగస్వాములతో పంచుకోవడాన్ని బట్టి లైంగిక సంబంధం కొరకైన భావోద్రేకాన్ని ఆనందించగలరు (1 కొరింథీ. 7:3-5). స్త్రీ పురుషులిరువురికీ ఒకే విధమైన అవసరత ఉంది; అయినను, ప్రేరేపితమయ్యే ప్రక్రియ పూర్తి విభిన్నంగా ఉండవచ్చు. పురుషులు ఖచ్చితంగా స్త్రీలను చూడటాన్ని బట్టి ప్రేరేపితమగుతారు. స్త్రీలు పోషింపబడి భద్రపరచబడాలని కోరుకుంటారు; లేదంటే, వారు ఉపయోగించుకొని నిందింపబడిన వారిగా భావించవచ్చు.

వివాహ బంధానికి బయట "వ్యక్తపరచుట"కు తమ్మును తాము అప్పగించు కోవడానికి కోరుకొనువారు, "సొంత శరీరమునకు హానికరముగా పాపము" చేయుచున్నారు (1 కొరింథీ. 6:18). ఒకరు గాని లేదా ఇద్దరూ ఇంకొకరిని సంతృప్తి కోసం ఉపయోగించుటకు ప్రయత్నిస్తారు. సాంఘిక అంగీకరణను, భద్రతను లేదా పేరును సంపాదించడానికి కొంత మంది తమ్మును తాము లైంగిక భాగస్వామిగా అప్పగించు కుంటారు. ఈ విధానంలో వారు వ్యభిచారులైయున్నారు. నిలకడ ఆధారంగా సంతృప్తి అరుదుగా లభిస్తుంది అయితే దురాశ నియంత్రిస్తుంది. దురాశ ఎల్లప్పుడూ మరింత కావాలని ఏడుస్తుంది లేదా కొంత విభిన్నమైనది కావాలని ఏడుస్తుంది (1 కొరింథీ. 6:9).

దేవుడు రూపొందించిన వివాహ బంధం మరియు ఆయన మానవులను సృజించిన ప్రత్యేక విధానం కూడా ఒక కుటుంబాన్ని ఉత్పత్తి చేస్తుంది. రూపకల్పన ఏమిటంటే ఒక స్త్రీ మరియు ఒక పురుషుడు. దేవుడు ఆదాము నుండి ఒక్క ప్రక్కటెముకను మాత్రమే తీసుకున్నాడు. ఎందుకంటే అతనికి ఒక్క సహకారి చాలు (ఆది. 2:21-25). తన తల్లి తీర్చలేని అవసరతను తీర్చి సహాయం చేయడానికి పురుషునికి ఒక్క భార్య చాలు. తన శిరస్సుగా ఉండటానికి భార్యకు అవసరమైన దంతయు ఒక్క భర్తే (1 కొరింథీ. 7:39; 11:3). మానవుడు పాపంలో పతనమైన తర్వాత పురుషుడు అనేక మంది భార్యలను కలిగియుండటానికి దేవుడు అనుమతించాడు; అయినను, యేసు, "సృజించినవాడు ఆది నుండి వారిని పురుషునిగాను స్త్రీనిగాను సృజించెననియు -ఇందు నిమిత్తము పురుషుడు తలిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరును ఏక శరీరముగా ఉందురని చెప్పెననియు మీరు చదువలేదా?" (మత్తయి 19:4, 5) అని అడిగాడు.

ప్రారంభం నుండి దేవుని వివాహ నిబంధనను గూర్చి మరియు స్త్రీ పురుష ఏర్పాటును గూర్చి ఏమీ మారలేదు. మానవాళి తమ మతాలలో మరియు తమ "భక్తిహీనమైన న్యాయ సభ"లలో (1 కొరింథీ. 6:1) అప్పుడప్పుడు వివిధ ఏర్పాట్లను అనుమతించారు. వారి దురాశను తీర్చుకోవడానికి చాలా వరకు మార్పులు పురుషుల చేత రూపొందించ బడ్డాయి. ఇరవై ఒకటవ శతాబ్దంలో మతప్రభుత్వాలు స్త్రీ పురుష లింగ భేదాన్ని లెక్కింపును తిరిగి ఏర్పాటు చేస్తున్నాయి. బలమైన ఏర్పాటును పొందడానికి కొనసాగే స్త్రీ స్వేచ్ఛా ఉద్యమం స్త్రీ దురాశను తీర్చడానికి మలచబడవచ్చు. మత పెద్దలు, జీవ నియమాలను గౌరవించడం కంటే శాస్త్రవేత్తల ప్రకృతి నియమాలను ఎక్కువగా గౌరవించుచున్నారు (లూకా 16:8). రెండు నియమాలు జీవితాన్ని వివరించి అది ఎలా అభివృద్ధి చెందుతుందో వివరించే దేవుని మార్గమైయున్నవి (2 కొరింథీ. 13:8).

దేవుడు రూపించిన ఏర్పాటును మరియు నిబంధనను స్త్రీ, పురుషులు అంగీకరించినప్పుడు మరియు దాని ప్రకారం వారి బిడ్డల ముందు జీవించినప్పుడు, పిల్లలు వినయముగా నేర్చుకొనే స్థితిలో పరిశుద్ధతను గూర్చి బోధ నొందుతారు. వారు పరిశుద్ధులుగా ఉంటారు (1 కొరింథీ. 7:14). వారి ఆత్మలు దేవుని యొద్ద నుండి వచ్చాయి; కాబట్టి, వారు గనుక దైవిక గృహంలో పెంచబడితే వారు తమ వ్యక్తిత్వంలోను మరియు గుణంలోను పరిశుద్ధులుగా ఉంటారు. అనుకూల తర్ఫీతు గృహంలో ఒక శక్తివంతమైన సాధనము. పిల్లలు తమ తల్లిదండ్రుల నీతి ప్రవర్తన ప్రకారం సత్యాన్ని తెలుసుకోవడం చేత జీవ సూత్రాలను నేర్చుకుంటారు.

తలిదండ్రులలో ఒకరు క్రైస్తవునిగా, ఇంకొకరు లోక జ్ఞానాన్ని బట్టి జీవిస్తున్నట్లుంటే ఈ పరిస్థితిలో -దైవక సూత్రం ఏమిటంటే ఒకరినొకరు "ఎడబాయకూడదు" 1 కొరింథీ. 7:10, 11. ఒకవేళ ఎడబాటు తప్పనిసరి అయితే, కుటుంబమంతటి నిమిత్తం సమాధాన పడటానికి ప్రయత్నించడమనేది పౌలు జ్ఞానము యొక్క సారాంశమైయున్నది (1 కొరింథీ. 12:12-16).

సంఘంలో ఇతర సభ్యుల హోదాకు తగిన క్రైస్తవులుగా మారిన తర్వాత "హోదా"ను నిర్వర్తించే కుటుంబాన్ని గూర్చిన ఆలోచనతో పౌలు ముందుకు వెళుతున్నాడు. యూదా సంస్కృతిలో సున్నతి పొందిన వారికి మరియు బానిసలైన సభ్యులకు అతడిచ్చే సూచనలు: "ప్రతివాడు ఏ స్థితిలో పిలువబడెనో ఆ స్థితిలోనే యుండవలెను" (1 కొరింథీ. 7:20). వారు "వెలుపటివారు"గా ఉన్నప్పుడు ఏ విధమైన ప్రాముఖ్యతను కలిగియుండని సమయంలో మనం క్రైస్తవులుగా "లోపటివార" మైయ్యాం (1 కొరింథీ. 5:12,13). లోపల, "అన్నిటియందు స్వాతంత్ర్యము" ఉంటుంది. మనలను పాపము నుండి మరియు మరణము నుండి స్వతంత్రులుగా ఉంచు "దేవుని ఆజ్ఞలను" మనం భద్రపరచు కొనుటకు స్వతంత్రులమైయున్నాం (1 కొరింథీ. 7:19; రోమా 8:1, 2). "క్రొత్త సృష్టి పొందుటయే గాని సున్నతి పొందుట యందేమియు లేదు, పొందకపోవుట యందేమియు లేదు" (గలతీ. 6:15).

*ప్రభువునందు పిలువబడిన దాసుడు ప్రభువు వలన స్వాతంత్ర్యము పొందినవాడు. ఆ ప్రకారమే స్వతంత్రుడై యుండి పిలువబడినవాడు క్రీస్తు దాసుడు.* *1 కొరింథీ. 7:22.*

## చర్చ కోసం ప్రశ్నలు

1. ఈ పాఠం కొరకైన వాక్య భాగంలో పౌలు రచనా శైలిలో ఉన్న మార్పును వివరించండి.
2. పౌలు తాను ఆ తర్వాత తీసుకున్న అంశాలను కాకుండా 1 కొరింథీ నిర్మాణంలో "స్త్రీని ముట్టుట" అనే దానిని గూర్చిన ప్రకటనకు ఎందుకని స్పందించి యుండవచ్చు?
3. పౌలు వాడిన "ఎడబాయుట, విడనాడుట" అనే పదాల అర్థంలోను మరియు సువార్తలలో యేసు వాడిన "పరిత్యజించుట" అనే పద అర్థంలోను ఉన్న తేడాను వివరించండి.
4. పౌలు బ్రహ్మచర్యాన్ని ఎందుకు హెచ్చరించాడు? పలు దశాబ్దాలుగా సంఘమంతటికీ ఇది సాధకము చేయలేనిదిగా ఎందుకు ఉంది?

5. అపొస్తలుడైన పౌలు ప్రకారం మొదటి శతాబ్దంలో లైంగిక దుర్నీతి అనేది ఎంత సాధారణమైనదిగా ఉండెను?

6. అణచుకొనుట మరియు మళ్లించుట అనే మానసిక దృక్పథానికి సంబంధించి 1 కొరింథీ. 7:37ను వివరించండి.

7. అశ్లీల చిత్రాలను చూడటమనేది స్త్రీల కంటే ఎక్కువ పురుషులకే ఎందుకని మరింత చెడు అలవాటుగా మారుతుంది?

8. లైంగిక సంబంధాల్లకై దేవుడిచ్చిన తమ అక్కరలను తీర్చుకోవడానికి లోకంలోని ప్రజలు తరచూ "వ్యక్తపరచుట" (1వ విషయాన్ని చూడండి) అనే దానిని స్వీకరించుటానికి నిర్ణయించుకుంటారు. ఈ "కామతప్తత" (burning passion) సంతృప్తి కొరకైన దేవుని ప్రణాళికను పట్టించుకోరు. ఇది "గెలుపు/విజయం" (win /win) సందర్భంగా ఎందుకు పనిచేయదు?

9. ఒక రైతు ప్రకృతి నియమాలను పట్టించుకోకపోవడం ఎంత అజ్ఞానం, అనారోగ్యమో - దేవుని వివాహ నిబంధనను మార్చటం కూడా అంతే అజ్ఞానమైనదిగాను మరియు అనారోగ్యమైనదిగాను ఎందుకున్నది?

10. లైంగిక భావోద్రేకం అనే అంశం నుండి తలిదండ్రులు మరియు వారి కుటుంబములోని పిల్లల పరిశుద్ధతలోనికి వెళ్లటం పౌలుకు ఒక సాధారణ మెట్టుగా ఎందు కుండెను?

11. పిల్లలు నేర్చుకునే స్థితియైన "వినయముతో నేర్చుకొనుట" అనే దానికి మరియు తలిదండ్రులలో కనీసం ఏ ఒక్కరైనా క్రైస్తవునిగా ఉండటం వలన కలిగే విలువకు మధ్య సంబంధం ఏమిటి?

12. సమాధానపడుట అనే మాటకు తర్జుమా చేయబడిన గ్రీకు పదం కటల్లస్సొ. అంటే తిరిగి జన్మించిన ఒక వ్యక్తి దేవునితో సహవాస మార్పును కలిగియున్నాడని అర్థం. 2 కొరింథీ. 5:17-20 మరియు గలతీ. 4:7 చూడండి. 1 కొరింథీ. 7:17-24లో కొరింథీయులకు పౌలు వ్రాసిన దానికి ఇదెలా సరిపోతుంది?